RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# రైతు ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిని అరెస్ట్ చేయాలి




**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**భూవివాదం కారణంగా వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన రైతు కన్నబోయిన ఓదెలు ఆత్మహత్యకు కారణమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పత్తి కృష్ణారెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజనీ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం హుజూరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2018లో ఓదెలు1 ఎకరం 4 గుంటల భూమిని రూ. 10.40 లక్షలకు కొనుగోలు చేయగా, రిజిస్ట్రేషన్ ఆలస్యాన్ని ఆసరాగా చేసుకుని కృష్ణారెడ్డి ఆ భూమిని తన పేరిట నమోదు చేసుకున్నారని రజనీ కుమార్ ఆరోపించారు. డబ్బులు పూర్తిగా చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడటంతో మనస్తాపానికి గురైన ఓదెలు గత నెల 2న క్రిమిసంహారక మందు తాగి, చికిత్స పొందుతూ 3న మృతి చెందారని తెలిపారు.

ఈ ఘటనపై ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీఆర్పీ మండల అధ్యక్షుడు తిరగమల్ల నాగార్జున,బొడ్డు దేవదాస్, బొడ్డు సుమన్, ఇమ్మడి ఉదయ్ కుమార్, తామన్ రామన్ కుమార్, మృతుడి కుమారుడు కన్నబోయిన కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పన్నూరులో భక్తిశ్రద్ధలతో చండీ హోమం

● దుర్గాదేవి నవరాత్రోత్సవాల్లో పాల్గొన్న ఆర్జీ-3 జీఎం సుంకరి మధుసూదన్

**రామగిరి, జోర్దార్ ప్రతినిధి:**రామగిరి మండలం పన్నూరు గ్రామంలోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో దుర్గాదేవి నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆలయ చైర్మన్ పెరుమాండ్ల ప్రసాద్ పర్యవేక్షణలో శ్రీ శక్తి కమిటీ ఆధ్వర్యంలో చండీ హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వేద పండితుడు మనోజ్ చారి వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా చండీ హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి ఆర్జీ-3



జనరల్ మేనేజర్ సుంకరి మధుసూదన్, స్థానిక సర్పంచ్ చిందం మహేష్, ఆర్జీ-3 భద్రతాధికారి కోల శ్రీనివాస్ గౌడ్ హాజరై పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులు పొందడంతో పాటు తీర్థప్రసాదాలు స్వీకరించారు. చండీ హోమం అనంతరం ఆర్జీ-3 జీఎం సుంకరి మధుసూదన్ ఆధ్వర్యంలో దీక్షలో ఉన్న భవానీమాతలకు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలకు హాజరైన జీఎంను ఆలయ చైర్మన్ పెరుమాండ్ల ప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆలయ సంప్రదాయాల ప్రకారం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి కమిటీ సభ్యులు, గ్రామ యువకులు, మహిళలు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నవదుర్గ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**హన్మకొండ జోర్దార్ ప్రతినిధి:**గోపాలపురం దేవరాజు కాలనీలో నవదుర్గ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు...

బ్రహ్మశ్రీ నాగిళ్ల వేణుశర్మ గారి ఆధ్వర్యంలో ఉదయం సాయంత్రం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ.. పిల్లలచేత శ్లోక పఠనం దేశం, ధర్మం సంప్రదాయాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఇక్కడ మహిళలు అందరూ ఐకమత్యం తో బతుకమ్మ ఆటపాటలతో తెలంగాణ సంస్కృతిని అద్దం పట్టేలా కార్యక్రమాలు ఆచరిస్తున్నారు . మరియు కమిటీ సభ్యులు పిల్లలకు పెద్దలకు మహిళలకు ఆటల పోటీలు నిర్వహిస్తూ బహుమతులు అందిస్తూ.. రోజుకొక రూపంలో అమ్మవారిని సేవిస్తున్నారు... ఈ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# జాతీయ రహదారిపై ధర్నాలు చేస్తే చర్యలు తప్పవు

● ఏసీపీ వి. మాధవి హెచ్చరిక




**హుజూరాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన మార్గాలను అనుసరించాలని, జాతీయ రహదారులపై ధర్నాలు నిర్వహించి ప్రజా రవాణాకు అంతరాయం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హుజూరాబాద్ ఏసీపీ వి. మాధవి హెచ్చరించారు. మంగళవారం ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. హుజూరాబాద్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ఆరు మండలాల ప్రజల ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సైదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన బజ్జూరి తిరుమల ఫిర్యాదుపై ఈ నెల 9న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు.

ఈ నేపథ్యంలో ఈ నెల 11న చల్లూరి కోమల, ములుగు లక్ష్మి తదితరులు జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిందన్నారు. ఈ ఘటనపై బజ్జూరి తిరుమల, చల్లూరి కోమల,ములుగు లక్ష్మిపై హుజూరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ధర్నాల వల్ల రోగులు,విద్యార్థులు, ఉద్యోగులు,ఇతర ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. పోలీసులపై ఫిర్యాదులు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని, ప్రజా రవాణాకు ఆటంకం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఏసీపీ స్పష్టం చేశారు.

# కారు టైరు పేలి ప్రమాదం.. చిన్నారికి తీవ్ర గాయాలు

**జోగులాంబ గద్వాల,(జోర్దార్ ప్రతినిధి)**మానోపాడు మండలం నుంచి అలంపూర్ దర్శనానికి వెళ్తున్న కుటుంబం నారాయణపురం స్టేజీ సమీపంలో కారు టైరు పేలడంతో ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో ఐదేళ్ల చిన్నారి వేదనకు తీవ్ర గాయాలు కాగా,అనిల్ కుమార్ (38), శిరీష (31), మరో చిన్నారి స్వల్పంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న మానోపాడు 108 సిబ్బంది క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు.



# కలెక్టరేట్‌లో నేడు బతుకమ్మ సంబరాలు

● ముగ్గులు, పాటల పోటీలు

**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నేడు (బుధవారం) వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలను విజయవంతం చేయాలని కోరారు.

అక్టోబరు 14న సాయంత్రం 5 గంటలకు బతుకమ్మ వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా మహిళా ఉద్యోగులకు సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఉద్యోగులందరికీ పాటల పోటీలు, అంత్యాక్షరి, స్టాండప్ కామెడీ పోటీలు జరగనున్నాయి. అలాగే వివిధ శాఖల మధ్య ఉత్తమ బతుకమ్మ, ఉత్తమ వేషధారణ, ఉత్తమ బిందీ పోటీలను నిర్వహించనున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌లోని అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కలెక్టర్ కోరారు.



# పోలవరం ప్యాకేజీ కుంభకోణంపై చర్యలు తీసుకోవాలి



● అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

● ఆదివాసీ సంక్షేమ పరిషత్

**చింతూరు,(జోర్దార్ ప్రతినిధి)**పోలవరం ప్రాజెక్టు భూసేకరణ, పునరావాస ప్యాకేజీ నిధుల్లో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను డిమాండ్ చేశారు.

దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అసలైన ఆదివాసీ భూ యజమానులకు అందాల్సిన పరిహారాన్ని గిరిజనేతరులకు అక్రమంగా చెల్లించారని ఆరోపించారు. విజిలెన్స్ నివేదికలు ఉన్నప్పటికీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోక పోవడంవిచారకరమన్నారు.

దిగువస్థాయి ఆదివాసీ ఉద్యోగులపై కేసులు నమోదు చేస్తూ, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉన్నతాధికారులను ఉపేక్షించడం వివక్షేనని విమర్శించారు. అక్రమంగా చెల్లించిన నిధులను రికవరీ చేసి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,అర్హులైన ఆదివాసీలకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో బల్లెం గంగాభవాని, యాలగడ్డ నాగేశ్వరరావు, నరసయ్యమ్మ, నాగేశ్వరరావు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినోపై ముందస్తు కార్యాచరణ



● గ్రామాల వారీగా పంటల పరిస్థితిపై అంచనా వేయాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలి

**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)** ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున వ్యవసాయ రంగంపై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ**

వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరు తడి పంటలు పండించేలా రైతులకు అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

గ్రామాల వారీగా పంటల పరిస్థితి, నీటి లభ్యతను అంచనా వేయాలని సూచించారు. పంటలు ఎండిపోయే పరిస్థితులున్న గ్రామాలు, నీటి కొరత ఏర్పడే అవకాశమున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో గుర్తించి నివేదికలు సమర్పించాలన్నారు.

వర్షపాతం, భూగర్భ జలాలు, సాగునీటి వనరుల లభ్యతపై సమగ్ర సమాచారం సేకరించి నివేదికలు సమర్పించాలని పేర్కొన్నారు.

రానున్న వ్యవసాయ సీజన్‌లో నీటి ఎద్దడి ఏర్పడకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థంగా వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు.

వ్యవసాయ, నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

వాతావరణ అంచనాలను నిరంతరం పరిశీలిస్తూ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన సూచనలు అందించి పంట నష్టాన్ని నివారించేందుకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, ఉద్యాన వన శాఖ అధికారి శ్రీనివాస్ రావు, డీఆర్డీవో నాగ పద్మజ, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బాలాజీ,

సిపిఓ చంద్రకళ, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాల లబ్ధిదారులతో బీజేపీ నాయకుల ముఖాముఖి



**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా హుజురాబాద్ పట్టణ బీజేపీ నాయకులు 'మార్పు కథ' కార్యక్రమాన్ని నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలిసి, పథకాల ద్వారా వారి జీవితాల్లో వచ్చిన మార్పు లను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి, సామాజిక భద్రతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్, రావుల వేణు, గంట సంపత్, ఇల్లందుల ప్రణీత్, నరాల రాజశేఖర్, యంసని శశిధర్, కొత్తకొండ ఉమాశంకర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల వ్యూహంపై సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

● ఢిల్లీలో ఎమ్మెల్యేలతో భేటీ

● భేటీ లో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హైదరాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలోని తన నివాసంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు,పార్టీ విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణపై ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి,



మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్ర నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని జేఎన్టీయూలో బతుకమ్మ సంబరాలు



● ఆటపాటలతో సందడిగా వేడుకలు

రామగిరి జోర్దార్ ప్రతినిధి:మంథనిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, విద్యార్థినులు, మహిళా ఉద్యోగులు ఆటపాటలతో సందడి చేశారు. కళాశాల ఆవరణలో ఉదయం నుంచే పండుగ వాతావరణం నెలకొంది.కళాశాలలోని ఆరు విభాగాల విద్యార్థులు పోటీపడి అందమైన బతుకమ్మలను రూపొందించారు. అనంతరం బతుకమ్మలను ర్యాలీగా తీసుకెళ్తూ సంప్రదాయ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. వేడుకల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థినులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. విశ్వవర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్ కుమార్, ఆరు విభాగాల విద్యార్థులు, ఉద్యోగులు, బోధన, బోధనేతర సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఐక్య కూటమి కార్యదర్శులకు ఘన సన్మానం



హుజూరాబాద్,(జోర్దార్ ప్రతినిధి)ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన ఐక్య కూటమి నాయకులు, హుజూరాబాద్ డిపో కార్యదర్శులు ఎం. రమేష్ (ఎంప్లాయీస్ యూనియన్), టి.ఎస్. సింగ్ (టీఎంయూ)లను రిటైర్డ్ గెజిటెడ్ హెచ్ఎం వేల్పుల రత్నం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కార్మికులకు రావాల్సిన బకాయిలను త్వరగా ఇప్పించేందుకు కృషి చేయాలని కార్యదర్శులను కోరారు.
ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ముక్కెర రాజు (అడ్వకేట్), ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య, జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షుడు మట్టెడ ప్రకాష్, బీసీ ప్రజాస్వామ్య వేదిక అధ్యక్షుడు సాదుల రవీందర్ బాబు, రిటైర్డ్ సంఘం అధ్యక్షుడు మార్త రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుల ప్రభాకర్, కార్యదర్శి పేరాల లక్ష్మణరావు, ముఖ్య సలహాదారు ఎం. రాజమౌళి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. చారి, వైస్ ప్రెసిడెంట్ ఈవీఆర్ నరసయ్య, ట్రెజరర్ ఏ.బి. రెడ్డి, ప్రచార కార్యదర్శి బత్తిని సంజీవ్, పోరేటి సమ్మిరెడ్డి, కొంపెల్లి వెంకటరెడ్డి, గోస్కుల ముత్యంరాజు, వీడీ రెడ్డి, బుర్ర శేఖర్, ఆర్ఆర్ రెడ్డి, కేపీ రెడ్డి, బీజీ రాజులు, ఎం. సారయ్య, సీహెచ్ నాగయ్య, బింగి ప్రభాకర్ తదితర కార్మికులు, కమిటీ సభ్యులు,రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గాయత్రీమాతగా భద్రకాళి అమ్మవారి దర్శనం

● భద్రకాళి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు
● సింహ,గజవాహన సేవలు



హనుమ కొండ,(జోర్దార్ ప్రతినిధి)వరంగల్‌లోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు మూడో రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా అమ్మవారిని గాయత్రీమాతగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాయత్రీమాతను దర్శించుకోవడం వల్ల మంత్రసిద్ధి కలుగుతుందని, చంద్రఘంటా, మహిషమర్దిని రూపాల ఆరాధనతో దుష్టశక్తులు, దుర్గుణాలు తొలగి పోతాయని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.అమ్మవారి అలంకరణకు దొంతుల ప్రభాకర్ రెడ్డి--అనిత, నామిరెడ్డి విక్రమ్ రెడ్డి--చైతన్య, కరణం ఫణిప్రసాద్--కాంచన దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. భద్రకాళి సేవా సమితి కన్వీనర్ అయితా గోపీనాథ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం, రాత్రి అన్నదానం నిర్వహించారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆలయ మాడవీధుల అభివృద్ధి పనులను పరిశీలించి, రథోత్సవానికి సిద్ధం చేస్తున్న రథాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషు,కుడా,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానాలను వెంటనే ప్రారంభించాలి



జోగులాంబ గద్వాల,(జోర్దార్ ప్రతినిధి)జిల్లాలో నిర్మాణం పూర్తయిన పల్లె దవాఖానాలను వెంటనే ప్రారంభించి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని ప్రజా సంఘాల నాయకులు జిల్లా వైద్యాధికారి డాక్టర్ సంధ్యను కోరారు. ఈ మేరకు ఆమెకు వినతిపత్రం సమర్పించారు.అయిజలో 30 పడకల ఆసుపత్రి, మాదిగవాడ రెండో బస్తీ దవాఖానా, గట్టు మండలం మాచర్ల పల్లె దవాఖానాను తక్షణమే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయిజ ఆంజనేయులు మాదిగ, మాచర్ల ప్రకాష్,పచర్ల రాజు, దేవప్ప,సంధ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు తాటి శ్రీనివాస్ మృతికి నివాళులు



● అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసిన తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి, జోర్దార్ ప్రతినిధి:రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు తాటి శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శ్రీనివాస్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించడంతో పాటు అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. శ్రీనివాస్ మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎల్లే రామ్మూర్తి, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క, కొమురయ్య గౌడ్, నాగేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సదయ్య, సర్పంచ్ వీరగోని రమాదేవి, శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచులు ఎరుకల ఓదెలు, కొండవేన ఓదెలు, మాజీ ఉపసర్పంచ్ వేగోలపు శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు వేగోలపు సంతోష్, వార్డు సభ్యులు భద్రపు శ్రీనివాస్, అనిల్, కాంగ్రెస్ నాయకులు ప్రదీప్, కొండవేన ప్రభాకర్, పోలు హరీష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈహెచ్ఎస్ పథకం అమలుకు అంగీకారం



● ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
● కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

హనుమకొండ,(జోర్దార్ ప్రతినిధి) హనుమకొండ జిల్లాలో గుర్తించిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) అమలు చేసేందుకు థానా కమిటీ సభ్యులు అంగీకరించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ సమక్షంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగుల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని, గుర్తించిన ప్రైవేట్ ఆసుపత్రులయాజమాన్యాలు ఈహెచ్ఎస్ పథకం అమలుకు సహకరించాలని సూచించారు. అర్హులైన ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.
జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ పథకం అమలుకు కమిటీ సభ్యులు అంగీకరించడం సంతోషకరమని పేర్కొన్నారు. సంబంధిత నిబంధనలు,మార్గ దర్శకాలను పాటిస్తూ ఉద్యోగులకు వైద్య సేవలు అందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో థానా కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాకేష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్, సభ్యులు డాక్టర్ విజయ్‌చందర్ రెడ్డి, డాక్టర్ విజయ్, డాక్టర్ బి.మోహన్ రావు, అదనపు డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహ ధ్వంసంపై కఠిన చర్యలు తీసుకోవాలి



హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)మెదక్ పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని చాకలి ఐలమ్మ జయంతోత్సవ కమిటీ కన్వీనర్ నిమ్మటూరి సాయికృష్ణ డిమాండ్ చేశారు.చాకలి ఐలమ్మ విగ్రహ ధ్వంసం తెలంగాణ పోరాట చరిత్ర, మహిళా ఆత్మగౌరవం, బడుగు బలహీన వర్గాల మనోభావాలపై దాడి అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని, విగ్రహాల ధ్వంసాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.

# అన్నపూర్ణ మాతగా దర్శనమిచ్చిన దుర్గాదేవి



జోగులాంబ గద్వాల,జోర్దార్ ప్రతినిధి:వడ్డేపల్లి పట్టణంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు అన్నపూర్ణ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీలకు ఐదు ప్రత్యేక బృందాలు



● నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు
● డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

హనుమకొండ,(జోర్దార్ ప్రతినిధి)జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీల కోసం ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన పలు ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేసి, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం--2010, నిబంధనలు--2012 ప్రకారం అనుమతులు, ధ్రువపత్రాలు, రికార్డులను పరిశీలించారు.
ఆసుపత్రుల్లో చికిత్స రుసుముల వివరాలు, వైద్యుల అర్హతల జాబితాను ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు, సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ధ్రువపత్రాలు, మున్సిపల్ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తదితర అంశాలను తనిఖీ చేశారు.ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన ఆసుపత్రులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డాక్టర్ అప్పయ్య హెచ్చరించారు.
ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన అనుమతులు, ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకొని తనిఖీ బృందాలకు సహకరించాలని ఆసుపత్రుల యాజమాన్యాలకు సూచించారు.

# దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణ హనుమాన్ బస్తి 33వ వార్డులో దుర్గామాత శరన్నవరాత్రుల కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు, మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, మూడవ రోజు అన్నపూర్ణాదేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.
అమ్మవారి దర్శనం, హారతి తర్వాత అన్నప్రసాద కార్యక్రమం లో పాల్గొన్నారు.
ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, సిరిశెట్టి సత్యనారాయణ, సుందర్ రావు, బడికల శ్రావణ్, ఈట రాకేష్, కలీమ్, దాగం చరణ్, భవాని ఉత్సవ కమిటీ సభ్యులు గోమాస తిరుపతి, సాయి క్రాంతి, పోలు శ్రీనివాస్, గొండ అనుదీప్, గుమ్మడి కృష్ణంరాజు, పసుపునేటి వంశీ, దుర్గం వంశీ, తదితర భవాని స్వాములు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలతో వన్యప్రాణులకు ప్రజలకు ప్రాణాపాయం

కాటారం,(జోర్దార్ ప్రతినిధి)కాటారం డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో అడవి పందుల వేట కోసం పొలాల్లో విద్యుత్ తీగలు అమర్చడం ప్రమాదకరంగా మారుతోంది.
వీటి వల్ల ప్రజలు, మూగజీవాల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఇప్పటికే వేట కుక్కలు సైతం బలవుతున్నాయని పేర్కొం టున్నారు.
అటవీ, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరు తున్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు

వికారాబాద్,(జోర్దార్ ప్రతినిధి)కోటిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించి నందుకు రమావత్ అనిత రమేష్ నాయక్ తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.
గిరిజన మహిళకు ఉన్నత పదవి కల్పించడం సంతోషంగా ఉందన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ, మండల రైతులకు మార్కెట్ కమిటీలో అన్ని సౌకర్యాలు కల్పిస్తానని, వారు పండించిన పంటలను కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.



బుధవారం,
అక్టోబర్ 14 2026

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



## ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని ఉద్యమాలు చేసిన

# మహోన్నతమైన వ్యక్తి, గుండా మల్లేష్

- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన మహోన్నతమైన వ్యక్తి, గుండా మల్లేశని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ అన్నారు.
మంగళవారం గుండా మల్లేష్ 6 వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణ పార్టీ కార్యాలయంలో, కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్య అతిథులుగా కలవేన శంకర్, మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు మిట్టపల్లి వెంకటస్వామి హాజరై, గుండ మల్లేష్ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులు అర్పించి ప్రసంగించారు. గుండ మల్లేష్ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి పేద ప్రజల సమస్యలపై అలుపెరుగని ప్రజా ఉద్యమాలు నిర్వహించి, దున్నేవానికి భూమి చెందాలని, భూమిలేని పేదలకు భూమి ఇవ్వాలని, లాకప్ డెత్ లకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన మహోన్నతమైన నేతనీ, సామాన్య కుటుంబంలో పుట్టి భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతానికి ఆకర్షితులై బాసెట్టి గంగారామ్,







పోతుగంటి పోశెట్టి,ల శిష్యుడై సింగరేణి ఉద్యోగాన్ని వదిలి కమ్యూనిస్టు పార్టీలో చేరి అంచలంచలుగా ఎదిగి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నికై ఆసిఫాబాద్ నియోజక వర్గానికి మూడు సార్లు, నూతనంగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గానికి ఒకసారి, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేశారనీ అన్నారు. నియోజకవర్గంలో అనేక ప్రజా సమస్యలను పరిష్కరించి, ఎన్నో ప్రభుత్వ భవనాలను, నిర్మింపజేసి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు, తుమ్మడిహేట్టి వద్ద ప్రాజెక్టు నిర్మించాలని, శాసనసభలో గల మెత్తి, అవినీతి లేకుండా నిస్వార్థ జీవితాన్ని గడిపిన మహోన్నతమైన నేతనీ. తన జీవితాన్ని మరణించేవరకు ప్రజాసేవకే అంకితం చేసిన త్యాగజీవనీ, ఆయన జీవితాన్నీ ఆదర్శంగా తీసుకొని, ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మల్లేష్ సతీమణి గుండ సరోజన, బొల్లంపూర్ణిమ, చిప్ప నరసయ్యా,బొల్లం తిలక్, అంబేద్కర్, బొంతల లక్ష్మీనారాయణ, బొల్లం సోని, గుండ చంద్రమణిక్యం, మేకల రాజేశం, డిఆర్ శ్రీధర్, రత్నం రాజ్యం, స్వామి దాసు, కామర దుర్గయ్య,కే తిరుపతి, జి మహేందర్ రెడ్డి, స్వర్ణలత, చంద్రయ్య, మిట్టపల్లి మల్లేష్, శంకర్, ప్రశాంతి, రవిశంకర్, తదితరులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వందల ఏళ్ల చరిత్ర కలిగిన

# కురాళ్ల బావి పునఃప్రారంభం



హసన్‌పర్తి,(జోర్దార్ ప్రతినిధి)హసన్‌పర్తి 66వ డివిజన్ గణేష్‌నగర్‌లోని విజయ గార్డెన్స్ సమీపంలో ఉన్న పురాతన కురాళ్ల బావిని శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పునఃప్రారంభించారు. పురోహితులు దహంగం రమేష్ శర్మ వేద మంత్రాల నడుమ పూజలు నిర్వహించగా,కాలనీ మహిళలు మంగళ హారతులతో బావిని పూజించారు.ఈ బావికి వందల సంవత్సరాల చరిత్ర ఉంది.గతంలో హసన్‌పర్తిలో జరిగే వివాహాలకు ముందు రోజు ఈ బావి వద్ద కురాళ్లు పట్టడం ఆనవాయితీగా ఉండేది.కురాళ్ల బావి, మంచినీళ్ల బావి, బోడబావి అనే పేర్లతో ప్రసిద్ధి చెందిన ఈ బావిని గతంలో తాగునీటి అవసరాలకు సైతం వినియోగించేవారు. కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్న బావిని ఉత్సవ కమిటీ సభ్యులు గుర్తించి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చారు.ప్రస్తుతం డివిజన్‌లోని కొన్ని కాలనీల్లో నీటి కొరత నెలకొనడంతో ఈ బావి నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించి అవసరాలకు వినియోగిస్తున్నారు. పురాతన బావిని పునరుద్ధరించి ప్రజలకు ఉపయోగపడేలా చేసిన కమిటీ సభ్యులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉప్పుల రవీందర్,దాది మధుసూదన్,దాది రాజు, రాజేశ్వర్,వేణుగోపాల్, నాగరాజు,గరిగె శ్రీనివాస్, గరిగె నాగార్జున, ఎర్రగట్టు గుట్ట దేవ స్థాన ధర్మకర్త గరిగె రమ్యకృష్ణ రాజు, తోట సంపత్, కన్నయ్య, రాకేష్, టి. రాజు,కామేశ్వర్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

## సబ్సిడీ పత్తి రకం 'రాశి స్విఫ్ట్'తో

# అధిక దిగుబడికి అవకాశం

- అధిక సాంద్రత సాగు విధానంపై 150 మంది రైతులకు అవగాహన
- వ్యవసాయ అధికారి సూర్యనారాయణ

గడ్డివానిపల్లె, జోర్దార్ ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం అధిక సాంద్రత పత్తి సాగు విధానాన్ని ప్రోత్సహించడంలో భాగంగా రైతులకు సబ్సిడీపై అందించిన 'రాశి స్విఫ్ట్' పత్తి రకంతో అధిక దిగుబడికి అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ అధికారి సూర్యనారాయణ తెలిపారు. గత సంవత్సరం మండల కేంద్రాల్లోని ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రాల ద్వారా రైతులకు ఈ పత్తి విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా గడ్డివానిపల్లె గ్రామానికి చెందిన రైతు గొల్ల రాజయ్యకు పది ప్యాకెట్ల విత్తనాలను అందించగా, ఆయన అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేశారు.
ఈ పంటను పరిశీలించేందుకు చుట్టుపక్కల




గ్రామాలకు చెందిన సుమారు 150 మంది రైతులు పాల్గొని, అధిక సాంద్రత సాగు విధానంలో కలిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఏవో సూర్యనారాయణ మాట్లాడుతూ.. 'రాశి స్విఫ్ట్' పత్తి రకం వివిధ రకాల నేలలకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. తెల్లదోమ, పచ్చదోమలను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉండటంతో పాటు, ఆకుల పరిమాణం చిన్నగా ఉండటం వల్ల పంటలో గాలి, వెలుతురు ప్రసరణకు అనుకూలంగా ఉంటుందని వివరించారు. కాయ కుళ్లు సమస్య తగ్గేందుకు దోహద పడుతుందని పేర్కొన్నారు.
ఈ రకంలో ఒక్కో కాయలో సాధారణంగా ఐదు పత్తి పగుళ్లకు బదులుగా 8 నుంచి 9 గింజలు ఉండే అవకాశం ఉందని, తద్వారా దిగుబడి పెరిగే అవకాశముందని తెలిపారు.
రెండో పంట సాగుకు కూడా అనుకూలంగా ఉంటుందని, గులాబీ రంగు కాయతొలుచు పురుగు ప్రభావాన్ని తప్పించుకునేందుకు దోహదపడుతుందని వివరించారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, విత్తన కంపెనీ ప్రతినిధి హరీష్, గ్రామ సర్పంచ్ గడ్డి శ్రీనివాస్‌తో పాటు సుమారు 150 మంది రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి లాభాల వాటాలో కార్మికులకు

# అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు మల్రాజు శ్రీనివాసరావు.

బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:సింగరేణి లాభాల వాటాలో కార్మికులకు అన్యాయం చేసిందని,
వాస్తవ లాభాలను దాచిపెట్టి, కేవలం 1754 కోట్లు మాత్రమే లాభాలు వచ్చాయని ప్రకటించడం అనుమానాలకు తావిస్తున్నదని, టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు మల్ రాజ్ శ్రీనివాసరావు మంగళవారం ఆరోపించారు.
గత సంవత్సరం 6300 కోట్ల రూపాయల లాభం రాగా, 34 శాతం ప్రకటించి ఇవ్వగా, ఈ సంవత్సరం ఒక్క శాతం కూడా పెంచకుండా గత సంవత్సరం ఇచ్చిన 34 శాతాన్ని ప్రకటించడం కార్మికులకు అన్యాయం చేయడమే అన్నారు.
ఇప్పుడు ఒక్కో కార్మికునికి సగటున 1,53,912 మాత్రమే వస్తాయని, గత సంవత్సరం సగటున ఒక లక్ష 95,000 వచ్చాయన్నారు.
కాంటాక్ట్ కార్మికులకు ఒక్క రూపాయి కూడా పెంచకుండా కేవలం 5,500 మాత్రమే ప్రకటించడం వారిని నిరాశకు గురిచేసిందన్నారు.




కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ప్రతి సంవత్సరం శాతాన్ని పెంచి ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని టీబీజీకేఎస్ యూనియన్ పరంగా తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇప్పటికైనా కాంట్రాక్ట్ కార్మికుల కైనా పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## చెన్నాపూర్‌లో అక్రమ ఇసుక డంప్ సీజ్

కొత్తపల్లిగోరి జోర్దార్ ప్రతినిధి:చెన్నాపూర్ గ్రామ శివారులోని ఓ ప్రైవేట్ స్థలంలో అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా సీజ్ చేశారు. అక్రమంగా ఇసుక నిల్వ చేసినట్లు అందిన సమాచారంతో కొత్తపల్లిగోరి ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజలక్ష్మి సిబ్బందితో పాటు పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీ నిర్వహించారు.
అక్కడ అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను గుర్తించి పంచనామా నిర్వహించిన అనంతరం సీజ్ చేశారు. అనుమతులు లేకుండా ఇసుకను నిల్వ చేయడం, అక్రమంగా తరలించడం లేదా విక్రయించడం చట్టవిరుద్ధమని అధికారులు తెలిపారు. అక్రమంగా ఇసుక నిల్వ చేసి, తరలించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై త్రిలోక్ నాథ్ రెడ్డి హెచ్చరించారు.



ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించే వారిని ఎట్టి పరిస్థితు ల్లోనూ ఉపేక్షించబోమన్నారు.
అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలు, రవాణాకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసు, రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం..

# చిన్నారి భవిష్యత్తుకు భరోసా

- మృతుడి కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం..
- పెద్ద కుమార్తె సంయుక్త పేరుపై పోస్టాఫీసులో డిపాజిట్

హుజురాబాద్/జమ్మికుంట జోర్దార్ ప్రతినిధి: జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన గిరవేణ శ్యామ్ ఇటీవల జమ్మికుంట పట్టణంలోని ఎఫ్‌సీఐ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పల్లె లవ కుమార్ కుమార్తె, అల్లుడు పల్లె అఖిల--విక్రమ్ దంపతులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి



తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. అంతటితో ఆగకుండా, తండ్రిని కోల్పోయిన చిన్నారి భవిష్యత్తుకు కొంతైనా భరోసా కల్పించాలనే గొప్ప ఆలోచనతో మృతుడి పెద్ద కుమార్తె గిరవేణ సంయుక్త పేరుపై రూ.20 వేల మొత్తాన్ని పోస్టాఫీసులో డిపాజిట్ చేశారు. కష్టకాలంలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సాయం చేయడంతో పాటు, చిన్నారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ విధంగా ముందుకు రావడం అభినందనీయమని గ్రామస్థులు కొనియాడారు.
ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని, పల్లె అఖిల--విక్రమ్ దంపతులు తమ సేవా భావంతో ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.

## టేకుమట్ల టీయూడబ్ల్యూజే నూతన కమిటీకి ఎమ్మార్పీఎస్ ఘన సన్మానం

టేకుమట్ల జోర్దార్ ప్రతినిధి:తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) టేకుమట్ల మండల నూతన కమిటీకి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. నూతన అధ్యక్షులు మారపల్లి రాజ కొమురయ్య, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, కోశాధికారి కన్నూరి రమేష్, భూపాలపల్లి డివిజన్ ఉప కార్యదర్శి దసారపు ప్రశాంత్‌లను శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, సమాజానికి వాస్తవాలను చేరవేయడంలో మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మార్పీఎస్



నాయకులు ఆకాంక్షించారు. జర్నలిస్టుల సేవలను అభినందిస్తూ నూతన కార్యవర్గానికి తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.
కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామచంద్ర మాదిగ, దూడపాక శ్రీనివాస్ మాదిగ, మండల మాజీ అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ, అంబేద్కర్ యువజన మండల అధ్యక్షులు మార పల్లి కొమురయ్య, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ, కోశాధికారి మచ్చ పైడి మాదిగ, ఎంఎస్పీ మండల ఉపాధ్యక్షులు ఎలుకటి నర్సయ్య మాదిగ, వికలాంగుల మండల అధ్యక్షులు అంబు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కోండ్ర తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ మచ్చ రాజయ్య, బొడ్డు రమేష్, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మారపల్లి చిన్న కొమురయ్య మాదిగ, ఉద్దామారి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఇంట్లోకి చొరబడి దాడి

# కేసు నమోదు

హసన్‌పర్తి,(జోర్దార్ ప్రతినిధి)మద్యం మత్తులో ఇంట్లోకి చొరబడి అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు అడ్డుకున్న వారిపై దాడి చేసిన ఘటనపై హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం..ఈ నెల 13న సాయంత్రం వారాల స్మశానవాటిక వద్ద మద్యం సేవించిన ఐదుగురు వ్యక్తులు స్థానికంగా సూరయ్య ఇంట్లోకి చొరబడి అసభ్యంగా ప్రవర్తించారు.
వారిని అడ్డుకున్న పావుశెట్టి వేణు మాధవ్ ,రత్నాకర్‌పై దాడి చేసి దుర్భాషలాడారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ ఆకునూరి మహేందర్ తెలిపారు.

# చాకలి ఐలమ్మ విగ్రహ ధ్వంసంపై
# కఠిన చర్యలు తీసుకోవాలి



**హసన్ పర్తి ,(జోర్దార్ ప్రతినిధి):**మెదక్ పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణ రజక సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాజు డిమాండ్ చేశారు.ఈ ఘటన తెలంగాణ పోరాట చరిత్రకు, మహిళా ఆత్మగౌరవానికి, బడుగు బలహీన వర్గాల మనోభావాలకు విఘాతం కలిగించే చర్యగా ఆయన పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మహనీయుల విగ్రహాలకు ప్రభుత్వం తగిన రక్షణ కల్పించాలని కోరారు.విగ్రహాల ధ్వంసాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా
## ఉస్మాన్ పాషా బాధ్యతల స్వీకరణ



**హుజురాబాద్,(జోర్దార్ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మహమ్మద్ ఉస్మాన్ పాషా మంగళవారం హైదరాబాద్‌లోని సంఘ భవనంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘ అధ్యక్షుడు పేరి వెంకటరెడ్డి ఆయనను ప్రధాన కార్యదర్శి కుర్చీలో కూర్చోబెట్టి అభినందనలు తెలిపారు.ఉస్మాన్ పాషా బాధ్యతలు స్వీకరించడంపై హుజురాబాద్ యూనిట్ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విష్ణుదాస్ గోపాలరావు, యూనిట్ అధ్యక్షుడు గంజి జయవర్ధన్, ప్రధాన కార్యదర్శి కోయల్‌కార్ దుర్గాజి, కార్యవర్గ సభ్యులు, గౌరవ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# గుర్తుతెలియని మహిళ మృతి



**హసన్ పర్తి,(జోర్దార్ ప్రతినిధి):**కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి డబ్బుల్ సెంటర్‌లో గుర్తుతెలియని మహిళ మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ ఎస్. రవికుమార్ తెలిపారు.ఈ నెల 12న తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో రవి కిరాణం దుకాణం ముందు సుమారు 62 ఏళ్ల వయస్సున్న మహిళ రక్తగాయాలతో పడి ఉండగా మున్సిపల్ సిబ్బంది గుర్తించారు వెంటనే 108 అంబులెన్స్‌లో ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం 6 గంటలకు మృతి చెందింది. ప్రాథమిక విచారణలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఆమెకు గాయాలైనట్లు వెల్లడైంది. మృతదేహాన్ని ఎంజీఎం ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు.మృతురాలి ఆచూకీ తెలిసిన వారు, కుటుంబ సభ్యులు కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌నులో సంప్రదించి సమాచారం అందించాలని ఇన్‌స్పెక్టర్ కోరారు.

# విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు
# ప్రశంసా పత్రాలు!




● అభినందించిన పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

**(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)**కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని వీణవంక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఆవుల తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ నెల్లి మోహన్, కానిస్టేబుళ్లు గిన్నారపు రవి, నల్ల కోమల్, కుర్రే ప్రవల్లిక విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసుల అంకితభావం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పనితీరు కీలకమని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ప్రశంసా పత్రాలు అందుకున్న పోలీసు సిబ్బందిని అభినందించారు.

# బరువు తగ్గాలంటే నీరే తాగాలా?
## డైట్ సాఫ్ట్ డ్రింక్స్‌తోనూ ఫలితం.. అధ్యయనంలో వెల్లడి..



సోషల్ మీడియా వేదికలైన ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిలో బరువు తగ్గించే ఆహార ప్రణాళికలు, ఛాలెంజ్‌లు విస్తృతంగా ప్రచారంలో ఉంటున్నాయి. బరువు తగ్గేందుకు చాలా పద్ధతులు కేలరీలను తగ్గించడం లేదా కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉండడంపై దృష్టి పెడుతున్నాయి. అయితే, తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం.. బరువు తగ్గించే క్రమబద్ధమైన కార్యక్రమంలో భాగంగా తీసుకుంటే, డైట్ సాఫ్ట్ డ్రింక్స్ కూడా నీటితో సమానమైన ఫలితాలను అందించే అవకాశం ఉంది. యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్ ప్రచురించిన ఈ అధ్యయనంలో, దీర్ఘకాలికంగా బరువు తగ్గేందుకు డైట్ సాఫ్ట్ డ్రింక్స్ దాదాపు నీటితో సమానమైన ఫలితాలను ఇచ్చినట్లు వెల్లడైంది. కేలరీలు లేని లేదా తక్కువ కేలరీలు కలిగిన స్వీటెనర్లతో తయారుచేసే పానీయాలపై ఇప్పటివరకు నిర్వహించిన పరిశోధనల్లో ఇది అత్యంత సుదీర్ఘమైన, సమగ్రమైన యాదృచ్ఛిక నియంత్రిత అధ్యయనంగా పేర్కొన్నారు.

**ఎన్ఎన్ఎస్ లేదా డైట్ పానీయాలు..**

నాన్ న్యూట్రిటివ్ స్వీటెనర్స్ (ఎన్ఎన్ఎస్) అనేవి చక్కెరకు ప్రత్యామ్నాయంగా పానీయాలు, ఆహార పదార్థాల్లో ఉపయోగించే తక్కువ లేదా సున్నా కేలరీల తీపి పదార్థాలు. 104 వారాల పాటు నిర్వహించిన క్లినికల్ ట్రయల్‌లో, దీర్ఘకాలిక బరువు నిర్వహణ కోసం ఎన్ఎన్ఎస్ పానీయాలు లేదా డైట్ పానీయాలు నీటితో సమానమైన ఫలితాలను అందించినట్లు వెల్లడైంది. ముఖ్యంగా అసిసల్ఫేమ్ పొటాషియం (అసిసల్ఫేమ్-కె), ఆస్పర్టేమ్, సుక్రలోజ్ వంటి స్వీటెనర్లు కలిగిన పానీయాలను పరిశీలించారు. ఈ పరిశోధన బ్రిటిష్ జర్నల్ ఆఫ్ న్యూట్రిషన్ లో ప్రచురితమైంది. అధిక బరువు లేదా ఊబకాయ సమస్యలు ఎదుర్కొంటున్న 493 మంది పెద్దలు ఈ పరిశోధనలో పాల్గొన్నారు. వీరికి క్రమబద్ధమైన ప్రవర్తనా ఆధారిత బరువు నిర్వహణ కార్యక్రమాన్ని అమలు చేశారు. యాదృచ్ఛిక పద్ధతిలో పాల్గొన్న వారిని రెండు బృందాలుగా విభజించి, ఒక బృందానికి రోజూ నీరు, మరో బృందానికి మార్కెట్లో అందుబాటులో ఉన్న డైట్ పానీయాలను అందించారు. ఈ పానీయాల్లో ఉపయోగించిన స్వీటెనర్ల పరిమాణం యూరోపియన్ ఫుడ్ సేఫ్టీ అథారిటీ (ఈఎఫ్ఎస్ఏ) నిర్దేశించిన భద్రతా పరిమితులకు లోబడి ఉంది.

**మెరుగ్గా ఫలితాలు..**

ప్రతిరోజూ డైట్ పానీయాలు తీసుకున్నవారు, నీరు తాగినవారితో పోలిస్తే దాదాపు సమానంగా బరువు తగ్గినట్లు పరిశోధకులు గుర్తించారు. రెండు బృందాల్లోనూ శరీర కూర్పు, నడుము చుట్టు కొలత, పలు జీవక్రియలకు సంబంధించిన కొలమానాల్లో మెరుగుదల కనిపించింది. ఎన్ఎన్ఎస్ పానీయాలు దీర్ఘకాలంలో జీవక్రియకు హాని కలిగిస్తాయని లేదా ఆకలిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని చెప్పే వాదనలకు ఈ ఫలితాలు మద్దతు ఇవ్వడం లేదని అధ్యయనం పేర్కొంది. యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్‌లో సైకాలజీ విభాగం డీన్ ప్రొఫెసర్ జోఆన్ హారోల్డ్ మాట్లాడుతూ, స్వీటెనర్లు ఆకలిని నియంత్రించే విధానాన్ని దెబ్బతీస్తాయని లేదా బరువు పెరగడానికి కారణమవుతాయని వ్యక్తమవుతున్న ఆందోళనలకు కఠినమైన, దీర్ఘకాలిక యాదృచ్ఛిక నియంత్రిత అధ్యయనంలో మద్దతు లభించలేదని తెలిపారు.

**డబ్ల్యూహెచ్ఓ మార్గదర్శకాలకు భిన్నం..**

ఈ అధ్యయన ఫలితాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) 2023లో జారీ చేసిన మార్గదర్శకాలకు భిన్నంగా ఉన్నాయి. బరువు నియంత్రణ కోసం చక్కెర రహిత స్వీటెనర్లను ఉపయోగించవద్దని అప్పట్లో డబ్ల్యూహెచ్ఓ సూచించింది. వీటిని దీర్ఘకాలం వినియోగించడం వల్ల కొన్ని ప్రతికూల ఆరోగ్య ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉందని కూడా హెచ్చరించింది. ముఖ్యంగా పెద్దల్లో టైప్-2 మధుమేహం, హృదయ సంబంధిత వ్యాధుల ముప్పు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అయితే, యూనివర్సిటీ ఆఫ్ లివర్‌పూల్ నిర్వహించిన ఈ కొత్త అధ్యయనానికి అమెరికన్ బెవరేజ్ అసోసియేషన్ నిధులు సమకూర్చింది. పరిశోధన ఫలితాల విశ్లేషణ, నివేదిక రూపకల్పనపై పరిశోధకులకు పూర్తి నియంత్రణ ఉన్నట్లు వెల్లడించారు.

**ముఖ్య గమనిక:** ఈ అధ్యయనం ప్రకారం, క్రమబద్ధమైన బరువు తగ్గింపు కార్యక్రమంలో డైట్ పానీయాలు నీటికి ప్రత్యామ్నాయంగా పనిచేస్తాయని తేలింది. అయితే, దీనివల్ల ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన ఫలితాలు వస్తాయని భావించకూడదు. అలాగే, ఈ ఒక్క అధ్యయనం ఆధారంగా డైట్ పానీయాలు దీర్ఘకాలికంగా పూర్తిగా సురక్షితమైనవని నిర్ధారించలేం.

# భారతీయుల్లో పెరుగుతున్న దృష్టి లోపం సమస్య
## జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు



చాలామంది కళ్లలో ఏదైనా సమస్య వచ్చినప్పుడే వాటి ఆరోగ్యం గురించి ఆలోచిస్తారు. అయితే అప్పటికే కొన్ని వ్యాధుల కారణంగా కోల్పోయిన చూపును తిరిగి పొందడం సాధ్యం కాదు. అందుకే ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా కళ్ల ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం అవసరం. 2026 సంవత్సరానికి ఈ దినోత్సవం నినాదం మీ కళ్లను ప్రేమించండి. ప్రతి ఒక్కరికీ అందుబాటులో, సరసమైన ఖర్చుతో కంటి వైద్యం అందించాలనే లక్ష్యంతో వ్యక్తిగత అనుభవాలు, సమాజ భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. దేశంలో 50 ఏళ్లు పైబడిన వారిలో నమోదైన అంధత్వ కేసుల్లో దాదాపు 93 శాతం నివారించగలిగినవేనని గత జాతీయ సర్వే వెల్లడించింది.

వీటిలో ప్రతి మూడు కేసుల్లో సుమారు రెండు కంటిశుక్లం కారణంగా ఏర్పడినవే. అంటే సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవడం, చికిత్స పొందడం ద్వారా అనేక సందర్భాల్లో చూపు కోల్పోకుండా నివారించవచ్చు. చిన్నతనం నుంచే కళ్ల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ముఖ్యం. ముఖ్యంగా భారతీయ పిల్లల్లో సమీప దృష్టి లోపం పెరుగుతోంది.

**సహజ వెలుతురులో గడపాలి..**

కంటిగుడ్డు సాధారణం కంటే ఎక్కువగా పొడవుగా పెరగడం వల్ల దూరంలోని వస్తువులు స్పష్టంగా కనిపించవు. ఎక్కువసేపు దగ్గరగా పుస్తకాలు చదవడం, తెరలను చూడడం, బయట వెలుతురులో గడిపే సమయం తగ్గడం వంటి అంశాలు దీనికి కారణమవుతాయి. పిల్లలు రోజుకు సుమారు రెండు గంటలు బయట సహజ వెలుతురులో గడపడం సమీప దృష్టి లోపం వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. చదువుతున్నప్పుడు ప్రతి 20 నిమిషాలకు ఒకసారి, సుమారు ఆరు మీటర్ల దూరంలోని వస్తువును 20 సెకన్లపాటు చూడాలి. దీన్నే 20-20-20 నియమం అంటారు. పిల్లలు కళ్లు చికిలించడం, టీవీకి దగ్గరగా కూర్చోవడం, తలను ఒకవైపు వంచి చూడడం వంటి లక్షణాలు చూపిస్తే కంటి పరీక్ష చేయించాలి. పాఠశాలలో చేరే ముందే పిల్లలకు కంటి పరీక్ష చేయించడం మంచిది. చిన్నతనంలో గుర్తిస్తే కొన్ని చూపు సమస్యలకు మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుంది.

**డిజిటల్ తెరలతో కళ్లపై ఒత్తిడి..**

20 నుంచి 30 ఏళ్ల వయసులో ఎక్కువసేపు కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు చూడడం వల్ల కళ్లపై ఒత్తిడి పెరుగుతుంది. తెరలను చూస్తున్నప్పుడు కనురెప్పలు ఆర్పే వేగం తగ్గి, కళ్లపై ఉండే తేమ పొర త్వరగా ఆరిపోతుంది. దీంతో కళ్లలో మంట, పొడిబారడం, అలసట వంటి సమస్యలు వస్తాయి. కావాలని తరచూ కనురెప్పలు ఆర్పడం, తెరను కంటి స్థాయికంటే కొద్దిగా దిగువన ఉంచడం, మధ్యమధ్యలో విరామం తీసుకోవడం ఉపశమనం కలిగిస్తాయి. నీలి వెలుతురును అడ్డుకునే కళ్లద్దాలు కంటి ఒత్తిడిని తగ్గించడంలో పెద్దగా ప్రయోజనం చూపుతాయని ఆధారాలు లేవు. దృష్టి లోపం లేదా కళ్లను కేంద్రీకరించడంలో సమస్య ఉన్నవారికి సరైన కళ్లద్దాలు అవసరమవుతాయి. కళ్ల ఎరుపును తాత్కాలికంగా తగ్గించే చుక్కలను తరచూ వాడితే సమస్య మళ్లీ పెరుగుతుంది. కళ్లు పొడిబారడాన్ని తగ్గించేందుకు వైద్యుల సూచనతో సంరక్షక రసాయనాలు లేని కంటి తేమ చుక్కలను వాడవచ్చు. నేత్ర వైద్యుడి సూచన లేకుండా స్టెరాయిడ్ కంటి చుక్కలను వాడకూడదు. వీటిని తప్పుగా ఉపయోగిస్తే కంటిలో ఒత్తిడి పెరిగి గ్లాకోమా లేదా కంటిశుక్లం వచ్చే ప్రమాదం ఉంటుంది.

**ఈ వయస్సు దాటితే కళ్లద్దాలు అవసరం..**

40 నుంచి 50 ఏళ్ల వయసులో చాలామందికి దగ్గరగా చదవడానికి కళ్లద్దాలు అవసరమవుతాయి. అయితే ఈ వయసులో గ్లాకోమా వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. ప్రారంభ దశలో ఈ వ్యాధి నొప్పి లేకుండా, చూపు మసకబారకుండా ఉంటుంది. మొదట పక్క చూపు దెబ్బతింటుంది. సమస్య గుర్తించే సమయానికి కొంత నష్టం శాశ్వతంగా మారుతుంది. అందువల్ల 40 ఏళ్లు వచ్చిన తర్వాత సమగ్ర కంటి పరీక్ష చేయించుకోవాలి. మధుమేహం, కుటుంబంలో గ్లాకోమా చరిత్ర, తీవ్రమైన సమీప దృష్టి లోపం లేదా దీర్ఘకాలంగా స్టెరాయిడ్లు వాడే అలవాటు ఉంటే ముందుగానే పరీక్షలు అవసరం. కంటిలో ఒత్తిడి కొలవడం మాత్రమే సరిపోదు. కంటి నాడిని పరిశీలించడం, అవసరమైనప్పుడు దృశ్య క్షేత్ర పరీక్షలు చేయడం కూడా ముఖ్యం.

**మధుమేహం ఉంటే జాగ్రత్త..**

మధుమేహం ఉన్నవారు కంటి పరీక్షలను వాయిదా వేయకూడదు. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండడం వల్ల కంటి వెనుక భాగంలోని రెటీనాలోని రక్తనాళాలు దెబ్బతినే పరిస్థితిని డయాబెటిక్ రెటినోపతి అంటారు. చూపు మసకబారే వరకు వేచి ఉండకుండా, టైప్-2 మధుమేహం ఉన్నవారు వ్యాధి నిర్ధారణ జరిగినప్పటి నుంచే ఏటా కంటిలోని రెటీనాను పరీక్షించుకోవాలి. 60 ఏళ్లు దాటినవారిలో కంటిశుక్లం, వయసుతో సంబంధం ఉన్న మాక్యులర్ డీజనరేషన్, గ్లాకోమా వంటి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. కంటిశుక్లం వల్ల కంటి కటకం మసకబారుతుంది. రాత్రిపూట దీపాల చుట్టూ కాంతి వలయాలు కనిపించడం, రంగులు వెలిసినట్లు అనిపించడం, కళ్లద్దాల పవర్ తరచూ మారడం దీని లక్షణాలుగా ఉంటాయి. అయితే సరైన సమయంలో శస్త్రచికిత్స చేయించుకుంటే చాలామందిలో చూపు మెరుగుపడుతుంది. వయసుతో వచ్చే మాక్యులర్ డీజనరేషన్ వల్ల చదవడానికి, ముఖాలను గుర్తించడానికి ఉపయోగపడే కేంద్ర చూపు దెబ్బతింటుంది. నేరుగా ఉన్న గీతలు వంకరగా కనిపించడం దీని ప్రారంభ హెచ్చరిక.

**కళ్లలో మార్పులు వస్తున్నాయా..**

ఒక్కో కన్ను మూసి విడిగా చూసుకుంటూ మార్పులను గమనించుకోవాలి. అయితే ఇంట్లో చేసుకునే పరీక్షలు వైద్య పరీక్షలకు ప్రత్యామ్నాయం కావు. ధూమపానం ఈ వ్యాధికి మార్చగలిగే ముఖ్యమైన ప్రమాద కారకం కాబట్టి దానిని మానేయడం అవసరం. కొన్ని ప్రత్యేక విటమిన్ పదార్థాలు కొందరికి ప్రయోజనం కలిగిస్తాయి. అయితే వాటిని వైద్యుల సూచనతోనే తీసుకోవాలి. 60 ఏళ్లు దాటినవారు, ముఖ్యంగా మధుమేహం లేదా ఇతర కంటి వ్యాధులు ఉన్నవారు, ఏటా నేత్ర వైద్యుడిని సంప్రదించాలి. ఈ పరీక్షల్లో కంటి ఒత్తిడి, కంటి నాడి, కంటి వెనుక భాగంలోని రెటీనా పరిశీలన ఉండాలి. రక్తపోటు, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోవడంతోపాటు బయటకు వెళ్లినప్పుడు అతినీలలోహిత కిరణాలను అడ్డుకునే కళ్లద్దాలు ధరించడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది.

**ఈ లక్షణాలు ఉంటే చికిత్స అవసరం..**

కళ్ల పొడిబారడం, అలర్జీలు, గాయాలు వంటి సమస్యలు ఏ వయసులోనైనా వచ్చే అవకాశం ఉంది. కళ్లలో ఇసుక ఉన్నట్లు అనిపించడం, మంట వంటి సమస్యలు నిరంతరం ఉంటే వైద్యులను సంప్రదించాలి. గోరువెచ్చని కాపడం పెట్టడం, కనురెప్పలను మృదువుగా శుభ్రం చేయడం, గదిలో తేమ ఉండేలా చూడడం, తెరలను చూసేటప్పుడు విరామాలు తీసుకోవడం కొంత ఉపశమనం కలిగిస్తుంది. అలర్జీ వల్ల కళ్లలో దురద వచ్చినప్పుడు వాటిని గట్టిగా రుద్దకూడదు. అలా చేయడం వల్ల కార్నియా దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. చల్లని కాపడం పెట్టడం, వైద్యులు సూచించిన కంటి చుక్కలు వాడడం మంచిది. క్రీడలు ఆడేటప్పుడు, ఇంట్లో మరమ్మత్తులు చేసేటప్పుడు, బలమైన రసాయనాలను ఉపయోగించేటప్పుడు కళ్లను రక్షించే ప్రత్యేక కళ్లద్దాలు ధరించాలి. ఏదైనా రసాయనం కంటిలో పడితే వెంటనే శుభ్రమైన ప్రవహించే నీటితో కనీసం 15 నిమిషాలపాటు కడిగి, కంటిని రుద్దకుండా అత్యవసర వైద్య సహాయం పొందాలి.

**సమస్య వచ్చే వరకు వేచి చూడొద్దు..**

కళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సమస్య వచ్చే వరకు వేచి ఉండాల్సిన అవసరం లేదు. పిల్లలను ప్రతిరోజూ బయట సహజ వెలుతురులో గడిపేలా ప్రోత్సహించాలి. 40 ఏళ్ల తర్వాత సమగ్ర కంటి పరీక్షలు చేయించుకోవాలి. మధుమేహం ఉన్నవారు ఏటా రెటీనా పరీక్ష చేయించుకోవాలి. 60 ఏళ్లు దాటినవారు క్రమం తప్పకుండా నేత్ర వైద్యుడిని సంప్రదించాలి. వారం రోజుల్లో చూపును మెరుగుపరుస్తామనే హామీలతో వచ్చే ఉత్పత్తులను నమ్మకూడదు.

ముఖ్యంగా వైద్యుల సూచన లేకుండా కంటి మందులు వాడకూడదు. కళ్లలో అసౌకర్యం కొనసాగితే నిర్లక్ష్యం చేయకుండా వైద్య సలహా తీసుకోవడం ద్వారా చూపును కాపాడు కునే అవకాశాలు మెరుగుపడతాయని నిపుణులు తెలియజేస్తున్నారు

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం
బుధవారం,
అక్టోబర్ 14 2026



## ఉప్పల్ స్టేడియంలో కాటేరమ్మ కొడుకు రికార్డులు ఇవే.. విండీస్‌కు దబిడ దిబిడే.



ఆదివారం జరిగిన మూడో టీ20లో వెస్టిండీస్‌పై భారత్ 14 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా 2-1 ఆధిక్యంలోకి వెళ్లింది. ఇప్పుడు సిరీస్ తదుపరి మ్యాచ్ కోసం హైదరాబాద్‌కు చేరుకుంది. భారత క్రికెట్‌లోని పలువురు స్టార్ ఆటగాళ్లకు ఇది ఐపీఎల్ వేదిక కాగా, అభిషేక్ శర్మకు మాత్రం సొంత మైదానంలాంటి ప్రాంతం.భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. భారత్-వెస్టిండీస్ 2026 టీ20 సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో అతను ఐదో స్థానంలో ఉన్నాడు. ఇప్పటివరకు మూడు ఇన్నింగ్స్‌ల్లో 110 పరుగులు చేశాడు. ఇండోర్‌లో జరిగిన గత మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ సాధించి మంచి ఊపులో ఉన్నాడు.ఇకఉప్పల్ స్టేడియంలో అభిషేక్ శర్మకు అద్భుతమైన రికార్డు ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఈ వేదికపై 26 ఇన్నింగ్స్‌లు ఆడిన అతను 821 పరుగులు సాధించాడు. అతని బ్యాటింగ్ సగటు 35.70గా ఉండగా, స్ట్రైక్ రేట్ 208.91గా ఉంది. ఈ మైదానంలో ళూలో అభిషేక్ శర్మ రెండు సెంచరీలు, ఐదు హాఫ్ సెంచరీలు సాధించాడు. దీంతో వెస్టిండీస్‌తో జరిగే నాలుగో టీ20లో సొంత ప్రేక్షకుల ముందు అతని బ్యాటింగ్ ఎలా ఉంటుందన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. టీమిండియా హైదరాబాద్‌కు చేరుకోవడంతో అభిమానుల దృష్టి అభిషేక్ శర్మపైనే ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు హోమ్ గ్రౌండ్ అయిన ఉప్పల్‌లో అతని రికార్డు కూడా ఆకట్టుకునేలా ఉంది. ఈ నేపథ్యంలో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో అభిషేక్ శర్మ గణాంకాలు ఎలా ఉన్నాయో చూద్దాం.హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో అభిషేక్ శర్మ మొత్తం 32 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. భారత్‌తో పాటు సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ జట్లకు ప్రాతినిధ్యం వహిస్తూ ఈ మైదానంలో బరిలోకి దిగాడు. 32 ఇన్నింగ్స్‌ల్లో అభిషేక్ శర్మ 975 పరుగులు చేశాడు. అతని బ్యాటింగ్ సగటు 34.82గా ఉంది. స్ట్రైక్ రేట్ ఏకంగా 211గా నమోదైంది. ఈ వేదికపై అతని ఖాతాలో రెండు సెంచరీలు, ఏడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.హైదరాబాద్‌లోని ఈ మైదానంలో అత్యధిక టీ20 పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో అభిషేక్ శర్మ మూడో స్థానంలో ఉన్నాడు. అతని కంటే ముందు డేవిడ్ వార్నర్, శిఖర్ ధావన్ ఉన్నారు.ల్లో ఈ వేదికపై అభిషేక్ శర్మ ఒక ఇన్నింగ్స్‌లో కేవలం 4 పరుగులు మాత్రమే చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 100.00గా ఉంది.ఉప్పల్ స్టేడియంలో అభిషేక్ శర్మకు అద్భుతమైన రికార్డు ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఈ వేదికపై 26 ఇన్నింగ్స్‌లు ఆడిన అతను 821 పరుగులు సాధించాడు. అతని బ్యాటింగ్ సగటు 35.70గా ఉండగా, స్ట్రైక్ రేట్ 208.91గా ఉంది. ఈ మైదానంలో ళూలో అభిషేక్ శర్మ రెండు సెంచరీలు, ఐదు హాఫ్ సెంచరీలు

## అలర్ట్.. తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసా..





ఎప్పటికప్పుడు.. బంగారం, వెండి ధరల్లో ఊహించని చోటుచేసుకుంటున్నాయి.. వాస్తవానికి బులియన్ మార్కెట్లో ఒక్కోసారి బంగారం ధర పెరిగితే.. మరికొన్నిసార్లు తగ్గుతూ వస్తుంటాయి.. దీనికి ప్రధాన కారణం అంతర్జాతీయ పరిస్థితులు.. అమెరికా-ఇరాన్ యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు మార్కెట్ ధరలపై ప్రభావం చూపుతున్నాయని.. మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా గురువారం అక్టోబర్ 8 ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి.24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ10 మేర తగ్గి.. రూ.1,49,560 గా ఉంది.22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర 10 తగ్గి.. రూ.1,37,090 గా ఉంది.వెండి కిలో ధరపై రూ.100 మేర తగ్గి.. రూ.2,34,900 లుగా కొనసాగుతోంది.అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.ప్రధాన నగరల్లో ధరలు..హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,49,560, 22 క్యారెట్ల ధర రూ.1,37,090 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.విజయవాడలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,49,560 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,37,090 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,49,690, 22 క్యారెట్ల ధర రూ.1,37,240 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 గా కొనసాగుతోంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,49,560, 22 క్యారెట్ల ధర రూ.1,37,090 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,49,580, 22 క్యారెట్ల ధర రూ.1,37,110 ఉంది. వెండి కిలో ధర రూ.2,44,900 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రా ధర రూ.1,49,560, 22 క్యారెట్ల ధర రూ.1,37,090 ఉంది. వెండి కిలో ధర రూ.2,34,900 లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.




## నా కెరీర్‌లో అత్యంత చీకటి రోజులవే..': రోహిత్ శర్మ

భారత క్రికెట్ చరిత్రలో అగ్రశ్రేణి బ్యాటర్లలో ఒకడిగా పేరుగాంచిన సంగతి తెలిసిందే. అద్భుతమైన బ్యాటింగ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తన కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలను చూశాడు. అయితే అతడి కెరీర్‌లో ఒక దశ మాత్రం తీవ్ర ఇబ్బందులతో నిండిపోయింది. తాజాగా ఆ కఠిన సమయాన్ని రోహిత్ గుర్తుచేసుకుంటూ కీలక విషయాలను వెల్లడించాడు.కెరీర్‌లో అత్యంత కష్టమైన సమయం ఏదంటే..?విధ్వంసకర బ్యాటింగ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో ఘనతలు సాధించిన రోహిత్ శర్మ.. టీమిండియా ఓపెనర్‌గా ఎన్నో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడాడు. అయితే అతడి కెరీర్ విజయాలతో మాత్రమే సాగలేదు. ఎన్నో క్లిష్ట పరిస్థితులను కూడా ఎదుర్కొన్నాడు. అలాంటి ఓ దశ తనను మానసికంగా తీవ్రంగా దెబ్బతీసిందని హిట్‌మ్యాన్ తాజాగా గుర్తుచేసుకున్నాడు.2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ ఓటమి..మాజీ భారత కెప్టెన్ రోహిత్ శర్మ తన షో 'ఫ్యామిలీ ఫుల్ హౌస్'లో మాట్లాడుతూ.. 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో ఎదురైన ఓటమి తన కెరీర్‌లోనే అతిపెద్ద షాక్ అని చెప్పాడు. "అది నా కెరీర్‌లో అత్యంత కఠినమైన దశ. 2007 నుంచి ఇప్పటివరకు అలాంటి సమయాన్ని నేను ఎప్పుడూ చూడలేదు. మేము అంత అద్భుతంగా ఆడుతున్న సమయంలో ఓటమి వస్తుందని అసలు ఊహించలేదు. కానీ క్రీడల్లో ఇలాంటివి జరుగుతుంటాయి. అంతా సవ్యంగా సాగుతోందని అనిపించే సమయంలోనే ఒక్కసారిగా పరిస్థితులు పూర్తిగా మారిపోతాయి. మనల్ని కిందకు పడేసే సంఘటనలు ఎదురవుతాయి. క్రీడలు మనకు ఇదే విషయాన్ని నేర్పిస్తుంది" అని రోహిత్ చెప్పాడు2024 టీ20 ప్రపంచకప్ విజయంపై రోహిత్ ఏమన్నాడంటే..?2024 టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో భారత్ సాధించిన అద్భుత విజయాన్ని గుర్తుచేసుకున్న రోహిత్ శర్మ.. 2023 వన్డే ప్రపంచకప్ ఓటమి తమలో గెలవాలనే ఆకలిని మరింత పెంచిందని చెప్పాడు. "2024 టీ20 ప్రపంచకప్‌లో ఆ స్థాయిలో గెలవాలనే తపన,

### కోహ్లీ కంటే ఖతర్నాక్ ప్లేయర్స్.. కట్‌చేస్తే.. బ్యాడ్‌లక్‌తో టీమిండియాకు దూరమైన ముగ్గురు..!

తమ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో నిరూపించుకోలేకపోవడంతో జట్టులో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోలేకపోయారు. ఇంతకీ ఆ ముగ్గురు ఆటగాళ్లు ఎవరో తెలుసుకుందాం.మనీష్ పాండే..2009లో ఐపీఎల్‌లో సెంచరీ చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచిన మనీష్ పాండే .. కెరీర్ ఆరంభంలోనే తన బ్యాటింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. 2016లో సిడ్నీలో ఆస్ట్రేలియాతో ౧ఊఖుతీఎ)ను ఒకప్పుడు కెవిన్ పీటర్సన్ వంటి స్టార్ ఆటగాళ్లతో పోల్చేవారు. దేశవాళీ క్రికెట్‌లో తన జట్టు తరఫున ఎన్నో అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. దీంతో అతడిని విరాట్ కోహ్లీ కంటే కూడా ప్రమాదకరమైన బ్యాటర్‌గా కొందరు భావించేవారు. అయితే గాయాలు, జట్టులో చోటు కోసం తీవ్ర పోటీ కారణంగా మనోజ్ తివారీ అంతర్జాతీయ క్రికెట్‌లో ఆశించిన స్థాయికి చేరుకోలేకపోయాడు.



కుడిచేతి వాటం బ్యాటర్ విరాట్ కోహ్లీ (ఎఱతీఫ్ ఖశీష్ట్రశ్రీఱ) భారత క్రికెట్ చరిత్రలో గొప్ప ఆటగాళ్లలో ఒకడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో పాటు నిలకడైన ప్రదర్శనతో అంతర్జాతీయ క్రికెట్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. అందుకే ఎంతో మంది యువ క్రికెటర్లకు విరాట్ కోహ్లీలా ఉన్నత స్థాయికి చేరుకోవాలనే కల ఉంటుంది. అయితే ఒకప్పుడు ముగ్గురు భారత ఆటగాళ్లను విరాట్ కోహ్లీ కంటే కూడా ఎక్కువ ప్రతిభావంతులుగా భావించేవారు. కానీ అంతర్జాతీయ క్రికెట్‌లో గిన వన్డేలో అజేయంగా 104 పరుగులు చేసి భారత్‌కు అద్భుత విజయాన్ని అందించాడు. ఆ ఇన్నింగ్స్‌తో తన ప్రతిభను మరోసారి చాటుకున్నాడు. అయితే నిలకడ లేకపోవడం, స్ట్రైక్ రేట్ వంటి అంశాలు అతడి కెరీర్‌పై ప్రభావం చూపాయి. దీంతో జట్టులో తన స్థానాన్ని శాశ్వతం సుకోలేకపోయాడు. తరచూ జట్టులోకి రావడం, బయటకు వెళ్లడం జరుగుతూ వచ్చింది.బెంగాల్‌కు చెందిన బ్యాటర్ మనోజ్ తివారీ (మీఖఅశీయ అతడిపై ఉన్న అంచనాలకు తగ్గట్టుగా సుదీర్ఘ కెరీర్‌ను కొనసాగించలేకపోయాడు.సౌరభ్ తివారీ..ఈ జాబితాలో చివరి పేరు జార్ఖండ్‌కు చెందిన ఎడమచేతి వాటం బ్యాటర్ సౌరభ్ తివారీ (ఝబతీఖఎష్ట్ర ౧ఊఖుతీఎ). పొడవాటి జుట్టు, బలమైన శరీరాకృతి, భారీ సిక్సర్లు కొట్టే సామర్థ్యంతో అతడిని 'ఎంఎస్ ధోనీ క్లోన్', 'జూనియర్ ధోనీ' అని పిలిచేవారు. 2008లో విరాట్ కోహ్లీ నాయకత్వంలోని భారత అండర్-19 జట్టులో సౌరభ్ తివారీ భాగంగా ఉన్నాడు.

## ఇంటర్నెట్ మార్కెట్‌లో గుత్తాధిపత్యం.. శాటిలైట్ సేవలతో ధరలు దిగొస్తాయా?




హైదరాబాద్ శివారులోని ఓ చిన్న పట్టణంలో ఆఫీస్ బ్రాడ్‌బ్యాండ్ తరచూ మొరాయిస్తుండటంతో, డెడ్‌లైన్ ఒత్తిడిలో మొబైల్ హాట్‌స్పాట్, పొరుగింటి వైఫైపై ఆధారపడాల్సిన పరిస్థితి ఒక వినియోగదారుడికి ఎదురైంది. ప్రతినెలా బిల్లు కట్టి ఫిర్యాదు చేయడం, సమస్య పరిష్కారం కోసం ఎదురుచూడటం అక్కడి వినియోగదారులకు పరిపాటిగా మారింది. దేశవ్యాప్తంగా బ్రాడ్‌బ్యాండ్ విస్తరణ రికార్డు స్థాయిలో సాగుతున్న వేళ, క్షేత్రస్థాయిలో నాణ్యత మాత్రం ఇలాంటి సమస్యల నడుమ కొట్టుమిట్టాడుతోంది.ఆగస్టు 2026 అధికారిక నివేదిక ప్రకారం, దేశంలో మొత్తం బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్ల సంఖ్య 1.1 బిలియన్లకు (1,101.21 మిలియన్లు) చేరింది. అయితే ఈ మార్కెట్లో దాదాపు 84 శాతం వాటా రెండు ప్రధాన సంస్థల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉంది. జియో 538.03 మిలియన్ల (48.86%) కనెక్షన్లతో మొదటి స్థానంలో నిలవగా, ఎయిర్‌టెల్ 386.39 మిలియన్ల (35.09%) కనెక్షన్లతో రెండో స్థానంలో ఉంది. మిగిలిన వాటాలో వీఐ 130.88 మిలియన్లు, బీఎస్ఎన్ఎల్ 27.82 మిలియన్లు, ఏసీటీ 2.48 మిలియన్ల కనెక్షన్లను కలిగి ఉన్నాయి.ఈ ఆధిపత్యం నడుమ శాటిలైట్ ఇంటర్నెట్ ప్రవేశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. స్టార్‌లింక్ జూన్ 2025లోనే జీఎంపీసీఎస్ లైసెన్స్, జూలై 2025లో ఇన్-స్పేస్ అనుమతులు సాధించినప్పటికీ, వాణిజ్య సేవలు ప్రారంభించడానికి అవసరమైన భద్రతా అనుమతులు, స్పెక్ట్రమ్ కేటాయింపుల దశలోనే నిలిచిపోయింది. వన్‌వెబ్, జియో శాటిలైట్ విభాగాలు సైతం ఇదే అనుమతుల ప్రక్రియను ఎదుర్కొంటున్నాయి. నిబంధనల అమలు నిష్పాక్షికంగా ఉందని ప్రభుత్వం చెబుతుండగా, మార్కెట్ ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికే అడ్డంకులు సృష్టిస్తున్నారని ఎలాన్ మస్క్ ఆరోపిస్తున్నారు. శాటిలైట్ నెట్‌వర్క్‌ల భద్రత అంశాలు క్షేత్రస్థాయిలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.అండమాన్ నికోబార్ దీవుల్లో డ్రగ్స్ వేటలో, మణిపూర్‌లో మిలిటెంట్ల వద్ద అనధికార స్టార్‌లింక్ టెర్మినల్స్ పట్టుబడ్డాయి. అంతర్జాతీయంగా అమెజాన్ అక్రమ గనుల తవ్వకాలు, మయన్మార్ స్కామ్ కేంద్రాలు, ఉక్రెయిన్‌లో రష్యా సైనిక బలగాల వద్ద కూడా ఈ పరికరాలు కనిపించాయి. సంస్థ నిబంధనలను ఉల్లంఘించిన వేలాది టెర్మినల్లను నిలిపివేసినప్పటికీ, స్థానిక నిఘా వ్యవస్థల పర్యవేక్షణకు చిక్కకుండా పనిచేసే స్వభావం వీటికి ఉండటంతో నియంత్రణ పెద్ద సవాలుగా మారింది.దేశంలో ఫైబర్, 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ విస్తరించిన ప్రాంతాల్లో కొత్త శాటిలైట్ సంస్థల రాక వల్ల నెలవారీ ధరలు తగ్గే అవకాశం తక్కువగానే కనిపిస్తోంది. జియో, ఎయిర్‌టెల్ 300 ఎంబీపీఎస్ వేగంతో కూడిన ఫైబర్

## బిగ్ బ్రేకింగ్.. కొత్త వడ్డీ రేట్లు ప్రకటించిన ఆర్బీఐ..

వడ్డీ రేట్లపై ఆర్బీఐ బిగ్ అనౌన్స్‌మెంట్ చేసింది. వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్ల మేర పెంచుతున్నట్లు ప్రకటన జారీ చేసింది. ప్రస్తుతం రెపో రేటు 5.25 శాతంగా ఉండగా.. ఇప్పుడు 5.50 శాతానికి చేర్చింది. అక్టోబర్ 5వ తేదీ నుంచి 7వ తేదీన ఆర్బీఐ ద్రవ్య విధాన పరపతి సమావేశాలు నిర్వహించారు. ఈ మీటింగ్‌లో రెపో రేట్లపై చర్చించిన అనంతరం ఈ ప్రకటన జారీ చేశారు. వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచనుందని గత కొద్ది కాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. పలు ఏజెన్సీలు, బిజినెస్ అనలిస్టులు కూడా రెపో రేటు పెంచే అవకాశముందని అంచనాలు వేశారు. దేశంలో ద్రవ్యోల్బణం పెరుగుతుండటం, ఆర్థిక వ్యవస్థపై ఎల్‌నినో ప్రభావం క్రమంలో ఆర్బీఐ వడ్డీ రేట్లను ఎలా ఉంచుతుందనే దానిపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. దీంతో ఆర్బీఐ ప్రకటన కోసం ఎదురుచూశారు. ఇప్పుడు ఎట్టకేలకు ఆర్బీఐ నుంచి ప్రకటన వచ్చింది. ఊహించినదే జరిగింది..ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచనుందని గత కొద్ది రోజులుగా వార్తలు



వస్తున్నాయి. ఇప్పుడు అందరూ అనుకున్నదే జరిగింది. వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచుతున్నట్లు ప్రకటించింది. ఆర్బీఐ ప్రకటనతో స?షక్ మార్కెట్లు కుప్పకూలాయి. 400 పాయింట్లకు పైగా నష్టంతో సెన్సెక్స్ కొనసాగుతుండగా.. నిఫ్టీ 170 పాయింట్లకుపైగా నష్టంతో కొనసాగుతోంది. రూపాయి మారకపు విలువ 10 పైసలు క్షీణించింది. రెపో రేరటు పెంపుతో ఈఎంఐలు కడుతున్నవారిపై భారం పడనుంది. ఫ్లోటింగ్ వడ్డీ రేటు ప్రకారం లోన్లు తీసుకున్నవారికి ఈఎంఐలు పెరగనున్నాయి. అలాగే కొత్తగా లోన్లు తీసుకోవాలన్నా అధిక వడ్డీ రేట్లు పడతాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసినవారికి, కొత్త ఎఫ్‌డీ చేసేవారికి మాత్రం దీని వల్ల లాభం జరగనుంది. వడ్డీ రేట్లు పెరగడం వల్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ల వల్ల అధిక ఆదాయం లభిస్తుంది. కొంతమందికి నష్టం జరగనుండగా.. మరికొంతమందికి రెపో రేటు పెంపు వల్ల లాభం జరగనుందని చెప్పవచ్చు.మరింత పెరుగుతాయా..?

అయితే ఆర్బీఐ రెపో రేటును రానున్న రోజుల్లో మరింత పెంచే అవకాశముందని తెలుస్తోంది. విడతల వారీగా వడ్డీ రేట్లను ఆర్బీఐ పెంచనుందని సమాచారం. వచ్చే సమావేశంలో మరో 25 బేసిస్ పాయింట్లు పెంచే ఛాన్స్ ఉండగా.. విడతల వారీగా 125 బేసిస్ పాయింట్ల మేర పెంచనుందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 2023లో ఆర్బీ వడ్డీ రేట్లను పెంచగా.. 2025లో తగ్గించింది. మూడేళ్ల తర్వాత ఇప్పుడు ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచింది.

బుధవారం,
అక్టోబర్ 14 2026

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం





# ప్రెగ్నెంట్?గా ఉండి ఆ సినిమాలో స్పెషల్ సాంగ్ చేశా

బాలీవుడ్‌లో తనదైన అందం, అభినయంతో ఒక వెలుగు వెలిగిన ప్రముఖ నటి సోనాలి బింద్రే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అప్పట్లో అగ్ర హీరోల సరసన నటించి దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ, తెలుగు ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. అయితే, ఆమె కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిన ఒక సూపర్‌హిట్ పాట గురించిన ఆసక్తికర విషయాన్ని సోనాలి తాజాగా ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఈ వార్త ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.మహారాష్ట్రకు చెందిన మరాఠీ ముద్దుగుమ్మ అయిన సోనాలి బింద్రే, హిందీ చిత్రాలతో స్టార్ డమ్ తెచ్చుకున్నప్పటికీ మరాఠీ చిత్ర పరిశ్రమపై తన ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. కేదార్ షిండే దర్శకత్వంలో తెరకెక్కిన సంచలన విజయం సాధించిన మరాఠీ చిత్రం 'అగ బై అరెచ్చా!'. ఈ చిత్రంలో సోనాలి బింద్రే ప్రత్యేక గీతంగా నటించిన 'చమ్ చమ్ కర్తా హై నశీలా బదన్' సాంగ్ ఎంతటి సెన్సేషన్ సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పాటలో ఆమె చేసిన అద్భుతమైన డ్యాన్స్, హావభావాలు కుర్రకారును విపరీతంగా ఆకట్టుకున్నాయి.మహారాష్ట్రకు చెందిన మరాఠీ ముద్దుగుమ్మ అయిన సోనాలి బింద్రే, హిందీ చిత్రాలతో స్టార్ డమ్ తెచ్చుకున్నప్పటికీ మరాఠీ చిత్ర పరిశ్రమపై తన ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నారు. కేదార్ షిండే దర్శకత్వంలో తెరకెక్కిన సంచలన విజయం సాధించిన మరాఠీ చిత్రం 'అగ బై అరెచ్చా!'. ఈ చిత్రంలో సోనాలి బింద్రే ప్రత్యేక గీతంగా నటించిన 'చమ్ చమ్ కర్తా హై నశీలా బదన్' సాంగ్ ఎంతటి సెన్సేషన్ సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పాటలో ఆమె చేసిన అద్భుతమైన డ్యాన్స్, హావభావాలు కుర్రకారును విపరీతంగా ఆకట్టుకున్నాయి.ఈ ఒక్క పాటతో ఆమెకు మరాఠీ ప్రేక్షకులలో దక్కిన క్రేజ్ అంతా ఇంతా కాదు. అయితే, ఇతని కెరీర్‌లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన ఈ పాట వెనుక ఒక ఆసక్తికరమైన నిజం దాగి ఉంది. ఈ పాటకు తాను ఒక్క రూపాయి కూడా పారితోషికం తీసుకోలేదని సోనాలి బింద్రే స్వయంగా వెల్లడించారు. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. "ఆ సమయంలో నాకు ఒక ఫోన్ కాల్ వచ్చింది. అప్పట్లో దర్శకుడు , చిత్ర యూనిట్ పూర్తిగా కొత్తవారమని చెప్పారు.ఈ ఒక్క పాటతో ఆమెకు మరాఠీ ప్రేక్షకులలో దక్కిన క్రేజ్ అంతా ఇంతా కాదు. అయితే, ఇతని కెరీర్‌లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన ఈ పాట వెనుక ఒక ఆసక్తికరమైన నిజం దాగి ఉంది. ఈ పాటకు తాను ఒక్క రూపాయి కూడా పారితోషికం తీసుకోలేదని సోనాలి బింద్రే స్వయంగా వెల్లడించారు. ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. "ఆ సమయంలో నాకు ఒక ఫోన్ కాల్ వచ్చింది. అప్పట్లో దర్శకుడు , చిత్ర యూనిట్ పూర్తిగా కొత్తవారమని చెప్పారు.ఒక కొత్త సినిమాకు, కొత్త దర్శకులకు నా సహాయం మంచి బూస్ట్ లభిస్తుందని నన్ను కోరారు" అని గుర్తుచేసుకున్నారు. "కొత్త వారికి , మరాఠీ సినిమా రంగానికి మద్దతుగా నిలవాలనే ఉద్దేశంతోనే నేను ఆ పాట చేయడానికి అంగీకరించాను. ఆ చిత్ర యూనిట్‌కు సహాయం చేయాలనే ఉద్దేశంతోనే నేను ఆ పాటలో నటించాను తప్ప, దాని కోసం ఎలాంటి రెమ్యునరేషన్ తీసుకోలేదు. వాళ్లు అడిగిన వెంటనే నా వంతుగా నేను ఏది ఉత్తమంగా చేయగలనో అది చేశాను"



# అప్పుడు ఆ హీరోయిన్‌ను చంపేయాలనిపించింది.

పేరుకు మలయాళం హీరోయినే అయినా తెలుగింటి ఆడపడుచుగా మారిపోయింది అనుపమా పరమేశ్వరన్. ఇప్పుడు తెలుగులో బిజి బిజీగా ఉన్న హీరోయిన్లలో అనుపమా కూడా ఒకరు. ఓవైపు స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తూనే మరోవైపు లేడీ ఓరియంటెడ్ సినిమాలకు సై అంటోంది అందాల తార. గతేడాది ఏకంగా ఆరు సినిమాల్లో నటించి మెప్పించిన ఈ ముద్దుగుమ్మ ఈ ఏడాది ఇప్పటికే రెండు సినిమాలతో ఆడియెన్స్ ను పలకరించింది. ఇప్పుడు క్రేజీ కల్యాణం అనే మరో సినిమాతో మన ముందుకు రానుంది అనుపమ. బద్రప్ప గాజుల తెరకెక్కించిన ఈ సినిమాలో అనుపమతో పాటు నరేష్ వీకే, తరుణ్ భాస్కర్, అఖిల్ రాజ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. బూసమ్ జగన్ మోహన్‌రెడ్డి నిర్మించిన ఈ సినిమా ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకుంది. దసరా కానుకగా అక్టోబర్ 16న ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో చిత్ర బృందం ప్రమోషన్లలో స్పీడ్ పెంచింది. హీరోయిన్ అనుపమ కూడా వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తోంది. ఈ నేపథ్యంలో తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలను పంచుకుంటోంది.కాగా మలయాళ బ్లాక్‌బస్టర్ సినిమా 'ప్రేమమ్'ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకుంది అనుపమా పరమేశ్వరన్. అయితే ఇదే సినిమాతో అనుపమకు మించి క్రేజ్ తెచ్చుకుంది న్యాచురల్ బ్యూటీ సాయి పల్లవి. ప్రేమమ్ సినిమా సమయంలో వీరి మధ్య మంచి అనుబంధం ఏర్పడింది. అయితే తాజాగా ఒక ఇంటర్వ్యూలో ప్రేమమ్ సినిమా గురించి మాట్లాడిన అనుపమ.. సాయి పల్లవి గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. 'ప్రేమమ్ సినిమా రిలీజ్ సమయంలో నా వయసు కేవలం 18 ఏళ్ల మాత్రమే. ఈ మూవీ నాకు లైఫ్ ఛేంజింగ్ మూమెంట్. అయితే ఆ

# సీఎం విజయ్‌ను కలిసిన విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా..



ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ సినిమా రణబాలి. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా జంటగా నటించిన ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గీతా గోవిందం, డియర్ కామ్రేడ్ వంటి హిట్స్ తర్వాత వీరిద్దరు కలిసి నటిస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. అక్టోబర్ 16న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ చేయనున్నారు. ఈ క్రమంలోనే కొన్నాళ్లుగా ఈ మూవీ ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఇదివరకే ఎన్నో ఇంటర్వ్యూలలో పాల్గొని సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తాజాగా విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్నా తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో గడిపిన సమయాన్ని గుర్తు చేసుకుంటూ విజయ్ దేవరకొండ సోషల్ మీడియాలో షేర్ చేసిన ట్వీట్ ఇప్పుడు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తుంది."అత్యంత ఆత్మీయులైన విజయ్ దళపతితో గడిపిన సమయం ఎంతో అద్భుతంగా ఉంది. రోజంతా పని ఒత్తిడిలో ఉన్నప్పటికీ, ఆయన మమ్మల్ని ఎంతో ప్రేమతో ఆహ్వానించారు. అలాగే జీవితం, పని , ప్రపంచం పట్ల తన వ్యక్తిగత ఆలోచనలను పంచుకున్నారు. కేవలం ఒక్క భేటీతోనే ఆయన నాకు అత్యంత ఇష్టమైన వ్యక్తిగా మారిపోయారు. మళ్ళీ కలుద్దాం, నా ప్రేమ, గౌరవంతో విజయ్ దేవరకొండ" అంటూ ట్వీట్ చేశారు విజయ్. ఈ పోస్ట్ ప్రస్తుతం అభిమానులను ఆకట్టుకుంటుంది.ఇక రణబాలి సినిమా విషయానికి వస్తే.. ఈ చిత్రానికి రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 16 ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ సినిమాను విడుదలైన సాంగ్స్, టీజర్, ట్రైలర్ ఆకట్టుకున్నాయి. స్వాతంత్రం రాకముందు రాయలసీమలో ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సినిమాగా తెరకెక్కించారు.



# ఆరో వారం నామినేషన్లలో ట్విస్టులు..

బిగ్ బాస్ తెలుగు ఇంట్లో ఆరో వారం నామినేషన్ల సందడి మొదలైంది. ఈసారి నామినేషన్ ప్రక్రియలో వైల్డ్ కార్డు కంటెస్టెంట్ల పాత్ర కీలకంగా మారినట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా ఓజీ కంటెస్టెంట్ల మధ్యే నామినేషన్ల పోరు సాగనుండటంతో హౌస్‌లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నిన్నటి ఎపిసోడ్ లో రోహిత్, వంశీ, ఝాన్సీ మధ్య మాటల యుద్ధం గట్టిగానే జరిగింది. ఈ వారం నామినేషన్ ప్రక్రియలో కొత్తగా ఇంట్లోకి అడుగుపెట్టిన కంటెస్టెంట్లకు ప్రత్యేక అవకాశం ఇచ్చాడు బిగ్ బాస్. వారు ఇద్దరు పాత కంటెస్టెంట్లను ఎంపిక చేసుకుని టాస్కులో పోటీ పడేలా చేయాల్సి ఉంటుందని చెప్పాడు బిగ్ బాస్. ఈ పోటీలో విజయం సాధించిన కంటెస్టెంట్‌కు ఇద్దరిని నామినేట్ చేసే అవకాశం లభిస్తుందని తెలిపాడు.ఈ క్రమంలో శివ్.. త్రిగుణ్, రోహిత్‌లను ఎంపిక చేశాడు. ఇద్దరి మధ్య జరిగిన పోటీలో రోహిత్ విజయం సాధించాడు. దీంతో అతడికి ఇద్దరు హౌస్‌మేట్స్‌ను నామినేట్ చేసే అవకాశం దక్కింది. ఈ క్రమంలో వంశీ, ఝాన్సీలను రోహిత్ టార్గెట్ చేశాడు. నామినేషన్ ప్రక్రియలో భాగంగా రోహిత్, వంశీ మధ్య మాటల యుద్ధం ఆసక్తికరంగా సాగింది. తన ఆటతీరుపై వంశీ చేసిన వ్యాఖ్యలకు రోహిత్ ఘాటుగా స్పందించాడు. వంశీ కూడా దానికి ధీటుగా మాట్లాడాడు. నామినేషన్ల విషయంలో తన తెలివిని ఉపయోగించి పాయింట్లు పెట్టారని రోహిత్ అన్నాడు.. తన గురించి మాట్లాడే విషయంలో హద్దులు దాటవద్దని వంశీ కౌంటర్ ఇచ్చాడు.ఇక తాను ఎలా మాట్లాడాలో కూడా రోహిత్ స్క్రిప్ట్ ఇస్తాడా.? అని వంశీ ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం మరింత ముదిరింది. దీనికి స్పందించిన రోహిత్.. స్క్రిప్ట్ ఇచ్చేంత అర్హత కూడా తనకు లేదని, తాను హీరోను కాదన్నట్టుగా వంశీ మాట్లాడుతున్నాడని అసహనం వ్యక్తం చేశాడు. మరోవైపు ఝాన్సీని కూడా రోహిత్ ప్రశ్నలతో ఇరుకున పెట్టే ప్రయత్నం చేశాడు. ఇమ్యూనిటీ వద్దని చెబుతున్నప్పుడు కెప్టెన్సీ ఎందుకు




# ఓటీటీలో దుమ్మురేపుతున్న తెలుగు కామెడీ సిరీస్..

సోషల్ మీడియా తెగ ట్రెండ్ అవుతున్న క్రేజీ మూవీ.. తెలుగు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై కంటెంట్ ఓరియంటెడ్ వెబ్ సిరీస్‌లు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా యూత్ అండ్ ఫ్యామిలీ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ వస్తున్న సిరీస్‌లు రికార్డు స్థాయి వ్యూస్‌ను సొంతం చేసుకుంటున్నాయి. తాజాగా టాలీవుడ్ వర్గాల్లో ఎంతో ఆసక్తిని రేకెత్తించిన రొమాంటిక్ కామెడీ వెబ్ సిరీస్ 'లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' డిజిటల్ రంగంలో సరికొత్త సంచలనం సృష్టిస్తోంది.ప్రముఖ హాస్య నటుడు హర్ష చెముడు ప్రధాన పాత్రలో నటించిన ఈ 6 ఎపిసోడ్‌ల మినీ సిరీస్, ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక 'ఈటీవీ విన్'తో పాటు గ్లోబల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో ఏకకాలంలో స్ట్రీమింగ్ అవుతోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ సిరీస్ ప్రేక్షకులను కట్టిపడేస్తూ ఏకంగా 100 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి అరుదైన రికార్డును నమోదు చేసింది.ప్రముఖ హాస్య నటుడు హర్ష చెముడు ప్రధాన పాత్రలో నటించిన ఈ 6 ఎపిసోడ్‌ల మినీ సిరీస్, ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక 'ఈటీవీ విన్'తో పాటు గ్లోబల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో ఏకకాలంలో స్ట్రీమింగ్ అవుతోంది. విడుదలైన అతి తక్కువ కాలంలోనే ఈ సిరీస్ ప్రేక్షకులను కట్టిపడేస్తూ ఏకంగా 100 మిలియన్లకు పైగా స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి అరుదైన రికార్డును నమోదు చేసింది.పెళ్లి మార్కెట్లో యువకులు ఎదుర్కొనే వాస్తవిక ఇబ్బందులు , సరదా సన్నివేశాల నేపథ్యంలో ఈ సిరీస్ తెరకెక్కింది. పల్నాడు ప్రాంతానికి చెందిన తేజ (హర్ష చెముడు) అనే అమాయక యువకుడు, తన లుక్స్ కారణంగా పెళ్లి చూపుల్లో రిజెక్షన్లు ఎదుర్కొంటూ ఉద్యోగం కోసం హైదరాబాద్ వస్తాడు. అక్కడ అతనికి ఆఫీస్‌లో ఎదురయ్యే ఊహించని పరిణామాలు, తన టీమ్ లీడ్ మధు (ఐశ్వర్య హోలక్కల్) తో ఏర్పడే లివ్-ఇన్ ఒప్పందం వంటి ఆసక్తికర మలుపులతో ఈ కథ నడుస్తుంది.పెళ్లి మార్కెట్లో యువకులు ఎదుర్కొనే వాస్తవిక ఇబ్బందులు , సరదా సన్నివేశాల నేపథ్యంలో ఈ సిరీస్ తెరకెక్కింది. పల్నాడు ప్రాంతానికి చెందిన తేజ (హర్ష చెముడు) అనే అమాయక యువకుడు, తన లుక్స్ కారణంగా పెళ్లి చూపుల్లో రిజెక్షన్లు ఎదుర్కొంటూ ఉద్యోగం కోసం హైదరాబాద్ వస్తాడు. అక్కడ అతనికి ఆఫీస్‌లో ఎదురయ్యే ఊహించని పరిణామాలు, తన టీమ్ లీడ్ మధు (ఐశ్వర్య హోలక్కల్) తో ఏర్పడే లివ్-ఇన్ ఒప్పందం వంటి ఆసక్తికర మలుపులతో ఈ కథ నడుస్తుంది.హర్ష చెముడు తనదైన సెటిల్డ్ యాక్టింగ్ , సహజమైన కామెడీ టైమింగ్‌తో సిరీస్‌ను ముందుండి నడిపించారు. ఆయనతో పాటు ఐశ్వర్య హోలక్కల్ నటన ఆకట్టుకోగా, హైపర్ ఆది, శ్రీవిద్య , జీవన్ కుమార్ తమదైన పంచ్ డైలాగ్స్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నారు. రొటీన్ ఫార్ములా అయినప్పటికీ, ఎంటర్‌టైనింగ్ స్క్రీన్‌ప్లే కారణంగా వీకెండ్ బింజ్ వాచ్ చేయడానికి ఈ సిరీస్ యూత్‌కు చక్కటి ఆప్షన్‌గా నిలిచింది.జుశ్రీఅస్త్రఅఎశ్రీవ ధ్పుఎష్ట్రఅశ్రీవతీ వీశీజ హర్ష చెముడు తనదైన సెటిల్డ్ యాక్టింగ్ , సహజమైన కామెడీ టైమింగ్‌తో సిరీస్‌ను ముందుండి నడిపించారు. ఆయనతో పాటు ఐశ్వర్య హోలక్కల్ నటన ఆకట్టుకోగా, హైపర్ ఆది, శ్రీవిద్య , జీవన్ కుమార్ తమదైన పంచ్ డైలాగ్స్‌తో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నారు. రొటీన్ ఫార్ములా అయినప్పటికీ, ఎంటర్‌టైనింగ్ స్క్రీన్‌ప్లే కారణంగా వీకెండ్ బింజ్ వాచ్ చేయడానికి ఈ సిరీస్ యూత్‌కు చక్కటి ఆప్షన్‌గా నిలిచింది.యూట్యూబ్ కామెడీ వీడియోలతో 'వైవా హర్ష'గా పాపులర్ అయిన హర్ష చెముడు, సహాయ నటుడిగా టాలీవుడ్‌లో తనకంటూ ఒక

# ఓటీటీలో ట్రెండ్ అవుతోన్న రేణూ దేశాయ్



సాధారణంగా కాశీ వెళ్లొచ్చిన వాళ్లు.. "కాశీలో అది వదిలిపెట్టాం, ఇది వదిలిపెట్టాం" అని చెబుతుంటారు. కానీ దర్శకుడు యమునా కిశోర్ గారు కాశీని చూసిన కోణం చాలా లోతైనది. "కాశీ మన నుంచి ఏమీ తీసుకోదు.. మన గుండెల్లో ఉన్న బాధను మాత్రమే తీసుకుంటుంది, తిరిగి మనకు స్వచ్ఛమైన సంతోషాన్ని ఇస్తుంది" అనే ఒక అద్భుతమైన తాత్విక థీమ్‌తో ఆయన కాశీ మజిలీ సినిమాను మలిచారు. మనిషి అంతరంగాన్ని ఆవిష్కరించే ఈ గొప్ప ఆలోచనే నేడు విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. తన 'డ్రీమ్ మర్చంట్స్' సంస్థ ద్వారా ఇప్పటివరకు 600కు పైగా అడ్వర్టైజ్‌మెంట్‌లను (యాడ్ ఫిల్మ్స్) రూపొందించిన అపారమైన అనుభవం దర్శకుడు డి. యమునా కిశోర్ గారి సొంతం. నిరంతరం గ్లామర్, హంగులతో కలర్‌ఫుల్‌గా ఉండే ఆ యాడ్ ప్రపంచం నుంచి కాసేపు బయటికి వచ్చి.. పూర్తిగా ఆధ్యాత్మిక వాసనలు గుబాళించేలా, మనసుకు హత్తుకునేలా ఈ సినిమా తీయడం ఆయనలోని అసలైన సృజనాత్మకతకు, వైవిధ్యానికి నిదర్శనం.రేణు దేశాయ్, శంకర్ ఇందుచూడన్ ప్రధాన పాత్రల్లో సహజమైన నటనతో ఆకట్టుకున్న ఈ సినిమా కోసం, దివంగత మహాకవి శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారు రాసిన ఒక అపురూపమైన పాటను ఉపయోగించారు. కథలోని ఆత్మను ప్రేక్షకుడి గుండెల్లోకి చేర్చడానికి సిరివెన్నెల గారి సాహిత్యాన్ని ఎంచుకోవడం,

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224